# తొలి వెలుగు

మంగళవారం,
26 అక్టోబర్ 2021
www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)





## ప్రధాని అరెస్ట్.. సైన్యం తిరుగుబాటు!



ఖార్టూమ్, తొలివెలుగు: అంత్యరుద్ధంతో సూడాన్ అల్ల కల్లోలంగా మారింది.సూడాన్ క్యాబినెట్‌లోని చాలా మంది సభ్యు లను మిలిటరీ అరెస్ట్ చేసింది. రాజధాని ఖార్టోమ్‌లో ప్రధాని అబ్దుల్లా హమ్‌డోక్ సైతం గృహ నిర్బంధంలో ఉంచింది.అటు ఇంటర్నెట్ సేవలను కూడానిలిపి వేసింది. దీంతో అక్కడ ఏం జరుగుతోందో ప్రజలకు తెలియకుండా పోయింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

---

ఏడున్నరేళ్ల కేసీఆర్ పాలనపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు రేవంత్ రెడ్డి. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, విద్యార్థులకు స్కాలర్ షిప్ అందక ఇబ్బందులు పడుతున్నారని చెన్నారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అని చెప్పారుగా దానిపై చర్చిద్దామా.. ఓయూకు ఎంత నిధులు కేటాయించారో మాట్లాడుకుందామా అని నిలదీశారు.



# పార్టీ అంటే.. ఇద్దరేనా?



హైదరాబాద్, తొలివెలుగు: టీఆర్ఎస్ పాలన దేశానికే ఆదర్శమంటూ ప్లీనరీ వేదిక కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ఎటాక్ చేశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. టీఆర్ఎస్ 20ఏళ్లు పూర్తి చేసుకుందని ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారన్న ఆయన.. ఉద్యమ ముసుగులో శవాల మీద గులాబీ పార్టీని విస్తరించారనిఆరోపించారు.కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి బొమ్మలే ప్లీనరీలో పెట్టుకున్నారని..తెలంగాణఅమర వీరులను స్మరించుకోలేదని మండిపడ్డారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఏపీలో జెండా ఎగరేస్తాం

## మా పాలన శభాష్



హైదరాబాద్, తొలివెలుగు: కేసీఆర్ పాలనలో పేదలు, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు ఇలా అన్నివర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారనేది ప్రతిపక్షాల ఆరోపణ. ఇచ్చిన హామీలేంటి..?అమలు చేస్తున్నదేంటి..? అంటూ తరచూ విమర్శల దాడి చేస్తునే ఉన్నాయి. ఇలాంటి సమయంలో టీఆర్ఎస్‌ప్లీనరీ జరగడం.. తన పాలన అత్యద్భుతం అంటూ కేసీఆర్ డబ్బా కొట్టుకోవడంపై కౌంటర్ ఎటాక్ స్టార్ట్ చేశారు ప్రతిపక్ష నేతలు. హైదరాబాద్ హైటెక్స్‌లో టీఆర్ఎస్ పార్టీ ద్విదశాబ్ది ఉత్సవాలు ప్రారంభించారు కేసీఆర్.పార్టీ జెండా ఆవిష్కరించి సభపై ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం తెలంగాణ తల్లికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన పలు అంశాలను ప్రస్తావించారు.ఒకరకంగా హుజూరాబాద్ దగ్గరలో నిర్వహించాల్సిన సభ రద్దవడంతో తాను చెప్పాల్సినవన్నీ ప్లీనరీ సభలో చెప్పారు కేసీఆర్. దళిత బంధును ఆపేది నవంబర్ 4 వరకేనని..ఆ తర్వాత పథకాన్నిఎవరూ ఆపలేరని అన్నారు. డిసెంబర్ నాటికి హుజూరాబాద్

దళిత బంధు వందశాతం అమలు
నా సభను ఆపాలని చూస్తున్నారు!
ప్లీనరీలో కేసీఆర్ భావోద్వేగం
పథకాలను ఎవరూ ఆపలేరు
ఏపీలో పార్టీ పెట్టి గెలుస్తాం కూడా!
మా గొప్ప పాలన చూసి..
పక్క రాష్ట్రాల్లో పిలుస్తున్నారు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

---

## నోళ్లు పెగలవేం..?

హైదరాబాద్,తొలివెలుగు:



ఉద్యమ నేల చల్లబడుతోంది. ఉక్కు పిడికిళ్లు చచ్చుబడి పోతున్నాయి. తెలంగాణ రాజకీయాలు విచిత్రంగా మారు తున్నాయి. ''గడీల గోడలను బద్దలు కొడతాం.. కేసీఆర్‌ను బజారుకు ఈడ్చుతాం..'' అంటూ సాధారణ సమయాల్లో పెద్ద పెద్ద డైలాగులతో కేసీఆర్ సర్కార్‌పై యుద్ధం చేసే కొన్ని రాజకీయ పార్టీలు హుజూరాబాద్ ఉపఎన్నిక వేళ పత్తా లేకుండాపోయాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రాష్ట్రపతి పాలన విధించాలి



ఢిల్లీ,తొలివెలుగు:ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని విజ్ఞప్తి చేశారు టీడీపీ అధినేత చంద్రబాబు.పార్టీ నేతలతో కలిసి రాష్ట్రపతి రామ్‌నాథ్‌ని కోవింద్‌ని కలిసిన ఆయన..వైసీపీ ప్రభుత్వం తీరుపై ఫిర్యాదు చేశారు.రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై దాడులు, అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని రాష్ట్రపతికి వివరించారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కుంటుపడిందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దళిత బంధు.. రిజర్వ్!

హైదరాబాద్,తొలివెలుగు:



దళిత బంధు పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిసాయి. అయితే తీర్పును మాత్రం హైకోర్టు రిజర్వ్‌లో పెట్టింది.దళిత బంధును ఎన్నికల సంఘం ఆపడాన్ని సవాల్ చేస్తూ నాలుగు పిటీషన్లు దాఖలు కాగా,ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకం అమలవుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు.ఒక్క హుజురాబాద్‌లోనే దళిత బంధు పథకం అమలు కావడం లేదని పిటీషనర్లు తెలిపారు.రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లాల్లో ఆమలవుతుందని కోర్టుకు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మహిళా పోషన్ అభియాన్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కారు.. మీరే నడపాలి

హైదరాబాద్,తొలివెలుగు:టీఆర్ఎస్ అధ్యక్షుడిగా మరోసారి కేసీఆర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గులాబీ శ్రేణులు.ప్లీనరీ సమావేశంలో పార్టీ ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి..కేసీఆర్ ఎన్నికను ప్రకటించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నేతలకు కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు కేసీఆర్. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి..అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. హైటెక్స్‌లోని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సిగ్గు విడిచారు!

హుజూరాబాద్,తొలివెలుగు:హుజూరాబాద్‌లో ఓటమి భయంతో ఓట్లు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నబెదిరింపులతో ఇప్పటికే దిగజారుడు రాజకీయాలు చేస్తున్న అధికార పార్టీ.. ఈ పరంపరలో మరో అడుగు ముందుకేసింది. హుజూరాబాద్‌లో ఉపఎన్నికల ప్రచారం కోసం అధికార యంత్రాంగాన్ని కూడా ఉపయోగించు కుంటోంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) అధికారులను కూడా రంగంలోకి దింపింది.వారితో మహిళా సంఘాల ప్రతినిధులు, సీఏలపై

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## భారీ కుట్ర..?

ముంబై,తొలివెలుగు: ముంబై డ్రగ్స్ కేసు కొత్త మలుపులు తిరుగుతోంది.క్రూయిజ్ షిప్లో మాదకద్రవ్యాలు పట్టుబడిన వ్యవహారాన్ని విచారిస్తున్ననార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే ముడుపులు తీసుకున్నారన్నఆరోపణలు సంచలనంగా మారాయి.ఈ అంశంపై ఆయన స్పందించారు.తనపై దురుద్దేశపూర్వకంగా దాడి జరుగుతోందని,తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ ఆయన స్పష్టం చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఖాకీవనంలో.. కరప్షన్ కింగ్స్

## సెటిల్ మెంట్లు.. దందాలు..

**కరెప్షన్‌లో ఆరితేరారు.. ఆ పోలీసులు**
**పొలిటికల్ సపోర్ట్‌తో వారు ఆడిందే ఆట..**
**రాజకీయ ఒత్తిళ్లతో చేతులెత్తేస్తున్న సీపీలు?**



హైదరాబాద్, తొలివెలుగు:

భారతదేశానికి, రాజ్యాంగానికి విధేయుడిగా ఉంటానని..రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో నిజాయితీగా వ్యవహరిస్తానని..నిష్పక్షపాతంగా, నిర్భయంగా, రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తానని.. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజలహక్కులను గౌరవిస్తూ, అప్పగించిన విధులను, కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తిస్తానని.. మనఃపూర్వకంగా ప్రమాణం చేస్తున్నా.. ఉద్యోగంలో చేరే టైమ్‌లో ప్రతీ పోలీస్ చేసే ప్రమాణం ఇది.కానీ.. కొందరు ఖాకీలు దీనికి పూర్తి భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో కొన్నాళ్లుగా బయటపడుతున్న పోలీసుల అక్రమాలే దీనికి నిదర్శనం. న్యాయం చేయాలని స్టేషన్ వెళ్తే ఎలాగోలా కాసులకు కక్కుర్తి పడుతున్నారు.ఒకరేమో నేరస్తులతో చేతులు కలిపి డబ్బులు దండుకుంటుంటే..ఇంకొందరు స్టేషన్ బెయిల్ ఇస్తామంటూ దోచుకుంటున్నారు. మరికొందరు భూ వివాదాల కేసు ఎప్పుడొస్తుందా..?అని ఎదురుచూస్తున్నారు. తాజాగా నార్సింగి సీఐ,ఎస్సై సెటిల్ మెంట్లు పోలీస్ శాఖపై ప్రజల్లో ఉన్న కాస్త నమ్మకాన్ని కూడా పోగొట్టేలా ఉన్నాయని గుసగసలు వినిపిస్తున్నాయి. ఒక్కసారి భూ వివాదాలు ఉన్న పోలీస్ స్టేషన్ లో పోస్టింగ్ వస్తే.. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకోకుండా సెటిల్ కావాలనే ఉద్దేశంతోనే కొందరు బరి తెగిస్తున్నట్లు తెలుస్తోంది.ఆ డబ్బులతో రాజకీయ నాయకులకు, పైరవీ దారులకు ఆశ చూపించి.. మరో డిమాండ్ ఉన్న పోలీస్ స్టేషన్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రేవంత్‌కు ఊరట!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## క్యాలీడర్ హై..?



దుబాయ్,తొలివెలుగు:రోమ్ నగరం తగలబడుతోంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయిస్తూ కూర్చున్నట్టు..కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వ్యవహారం కనిపిస్తోందంటున్నారు రాజకీయ పరిశీలకులు.పీసీసీ చీఫ్ పదవి రాకపోవడంతో అసంతృప్తితో ఉన్నఆయన..ఎప్పుడేం చేస్తున్నారో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కోవిడ్ వార్డులు మళ్లీ రెడీ!

థర్డ్ వేవ్ ముప్పు పొంచి ఉందా?
కేసులు పీక్ స్టేజ్‌కి వెళ్తున్నాయా!
ఆసుపత్రుల్లో 25శాతానికి పెరిగిన..!
నిర్లక్ష్యం ఫలితాలు కనిపిస్తున్నాయా!





ఢిల్లీ,తొలివెలుగు:

కరోనా మహమ్మారి మళ్లీ పడగ విప్పుతోందా?దేశానికి థర్డ్ వేవ్ డేంజర్ బెల్స్ మోగుతున్నాయా? రెండో దశ విజృంభణ తర్వాత తగ్గుతూ వస్తున్న కేసులు..దసరా నుంచి మళ్లీ పెరుగుతున్నపరిస్థితులు కనిపిస్తున్నాయి.ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో కరోనా చికిత్స కోసం మళ్లీ రోగులు పరుగులు పెడుతున్నారు.గతవారంతో పోలిస్తే కరోనాతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరుతున్నవారి సంఖ్య 20-25 శాతం పెరిగినట్టుగా యాజమాన్యాలు చెబుతున్నాయి. దీంతో మళ్లీ కోవిడ్-19 కోసం ప్రత్యేక వార్డులను సిద్ధం చేస్తున్నాయి.కొద్ది నెలలుగా నెలకు సగటున ఐదుగురు మాత్రమే కరోనా చికిత్సకోసం వచ్చేవారని,కానీ ఇప్పుడు వారంలోనే ఆ సంఖ్య కనిపిస్తోందని నివేదిస్తున్నాయి.దసరా కారణంగా ప్రయాణాలుపెరగడం,జనం గుంపులు గుంపులుగా తిరగడంతో ఇన్ఫెక్షన్ కేసుల్లో పెరుగుదల కనిపిస్తున్నట్టు ప్రైవేట్ ఆస్పత్రులు చెబుతున్నాయి.అయితే వచ్చినవారిలో తీవ్రత మాత్రం అధికంగా ఉండటం లేదని చెబుతున్నాయి.వ్యాక్సినేషన్ కారణంగా ఇది జరిగిఉండొచ్చని ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు చెబుతున్నారు. ఇటీవల డెంగ్యూ కేసులతో ఎక్కువగా ఆస్పత్రులు వచ్చారని,కానీ ఇదే సమయంలోకరోనా కేసులు కూడా పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కొత్తగా నమోదయ్యే కరోనా కేసుల సంఖ్య స్థిరంగా ఉన్నప్పటికీ..స్థానికంగా మాత్రం పరిస్థితులు కాస్త ఆందోళన కలిగిస్తున్నాయని అంటున్నారు.అయితే ఈ పెరుగుదల తాత్కాలికమేనా.. లేక మరో విజృంభణకు దారి తీస్తుందా అన్నది సునిశితంగా పరిశీలిస్తున్నట్టుగా స్పష్టం చేస్తున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# యుద్ధం తర్వాత!




దుబాయ్, తొలివెలుగు:

టీ-20 వరల్డ్ కప్‌లో కోహ్లీసేనను ఓడించి అందరికీ షాకిచ్చింది పాకిస్తాన్.అయితే మ్యాచ్ అనంతరం కనిపించిన కొన్ని దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.మ్యాచ్ ముగిసిన తర్వాత పాక్ ఓపెనర్లు రిజ్వాన్, బాబర్‌ను టీమిండియా కెప్టెన్ కోహ్లీ అభినందించాడు. అలాగే ధోనీతో కూడా పాకిస్తాన్ క్రికెటర్లు సరదాగా మాట్లాడుతున్న ఫొటోలు బయటకొచ్చాయి. ప్రస్తుతం ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. మ్యాచ్ ప్రజెంటేషన్ కార్యక్రమం ముగిసిన తర్వాత గ్రౌండ్‌లో ఉన్న ధోనీ దగ్గరకు ముందుగా షోయబ్ మాలిక్ వెళ్లాడు. తర్వాత కాసేపటికి పాక్ కెప్టెన్ బాబర్, స్పిన్నర్ ఇమాద్ వెళ్లారు. ముగ్గురితో సరదాగా మాట్లాడాడు ధోనీ. అనంతరం పాక్ బౌలర్ షహన్వాజ్ కోరిక మేరకు అతనితో ఫొటోలు దిగాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# గులాబీ ఫ్లెక్సీ.. కమలం ఫైర్




హైదరాబాద్,తొలివెలుగు:

నగరంలో ఎక్కడబడితే అక్కడ గులాబీ ఫ్లెక్సీలతో నింపటాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పలు ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించింది.సికింద్రాబాద్ బుద్ధ భవన్ దగ్గర బీజేపీ కార్పొరేటర్లు నిరసనకు దిగారు.డీఆర్ఎఫ్ డైరెక్టర్ విశ్వజిత్ టీఆర్ఎస్ ఏజెంట్ గా పని చేస్తున్నారని ఆరోపించారు.అధికారులు పక్షపాత వైఖరిని విడనాడాలని సూచించారు.నగరవ్యాప్తంగా పెట్టిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు బీజేపీ కార్పొరేటర్లు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# రిక్షావాలా.. పన్ను 3కోట్లు




లక్నో,తొలివెలుగు:అతను రిక్షా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మహా అయితే రోజుకి 3వందలు..అదృష్టం బాగుంటే 4 వందలు సంపాదిస్తుంటాడు. పేరు ప్రతాప్ సింగ్..ఊరు ఉత్తరప్రదేశ్ మథురా జిల్లాలోని బకల్ పూర్.అయితే సడెన్‌గా ప్రతాప్ ఇంటికి ఐటీ అధికారులు వచ్చారు.రూ. 3కోట్ల పన్నుఎగ్గొట్టావంటూ నోటీసులిచ్చారు.అంతే అతడికి నోట మాట రాలేదు.ఏడాదికి లక్ష రూపాయలు సంపాదించే తాను రూ. 3కోట్ల పన్ను ఎగ్గొట్టడం ఏంటని షాకయ్యాడు. అధికారుల నోటీసులతో అయోమయంలో పడ్డ ప్రతాప్ ఓ న్యాయవాదిని సంప్రదించాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఆ పెళ్లితో..ఆమె జైలుకే!



హైదరాబాద్,తొలివెలుగు: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ జాకీ భగ్నానీతో ప్రేమలో ఉన్నానని ఇటీవలే ప్రకటించింది. ఈ ఇద్దరి పెళ్ళికి ప్రస్తుతం కుటుంబ సభ్యులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇటువంటి సమయంలో ఓ జ్యోతిష్యుడు చెప్పిన మాటలు చర్చనీయాంశంగా మారాయి.ఆ జ్యోతిష్యుడు మరెవరో కాదు.గతంలో సమంత,నాగ చైతన్య విడిపోతారని చెప్పిన వేణు స్వామి.జాకీ,రకుల్ ప్రీత్ సింగ్‌లు సమస్యలు ఎదుర్కొంటారని రకుల్ నక్షత్రం రాశి వారి గ్రహాల స్థానాలు వివాహానికి అనుకూలంగా లేవని వేణుస్వామి చెప్పారు.అలాగే వారి నిశ్చితార్థం రద్దు అవుతుందని వారి రిలేషన్ కూడా బ్రేకప్‌తో ముగుస్తుందని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సూపర్‌స్టార్‌కు..దాదాసాహెబ్ ఫాల్కే

ఢిల్లీ, తొలివెలుగు:



ఢిల్లీలో జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది.గత మార్చిలో అవార్డులను ప్రకటించగా..తాజాగా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా నటీనటులు,ఇతర ప్రముఖులకు అందజేశారు. సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్. దాదాపు 40 ఏళ్లుగా సినీ పరిశ్రమలో అందిస్తున్నసేవలకు గానుఆయన్ను ఈ అవార్డు వరించింది. నటుడిగా, నిర్మాతగా, స్క్రీన్ ప్లే రైటర్‌గా సినీరంగానికి రజినీకాంత్ ఎన్నో విశిష్టమైన సేవలు అందించారు. ఇటు అసురన్ చిత్రానికి సంబంధించి ఉత్తమ నటుడిగా ధనుష్ అవార్డు అందుకున్నారు.ఒకే ఏడాదిలో రజినీకాంత్, ఆయన అల్లుడు ధనుష్..జాతీయ పురస్కారాలు అందుకోవడంతో సూపర్ స్టార్ అభిమానులు సంబరాల్లో ఉన్నారు. ఇక పలు తెలుగుసినీ ప్రముఖులు జాతీయ అవార్డులను అందుకున్నారు. తెలుగులో ఉత్తమ చిత్రంగా జెర్సీ,పాపులర్ చిత్రంగా మహర్షి నిలిచాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## హమ్మయ్య.. ఒక పరీక్ష ముగిసింది

హైదరాబాద్,తొలివెలుగు:ఎంతో ఉత్కంఠ నడుమ ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి.కరోనా కారణంగా విద్యార్థులను సెకెండియర్‌కు ప్రమోట్ చేసింది ప్రభుత్వం.అయితే ఈమధ్యే పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసింది.ప్రమోట్ అయినవారికి పరీక్షలేంటని తల్లిదండ్రుల సంఘం హైకోర్టులో కేసువేసినా నిల బడలేదు. దీంతో షెడ్యూల్ ప్రకారం పరీక్షలు స్టార్ట్ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,768 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్నిచోట్లా కోవిడ్ ఆంక్షలు విధించారు.తొలిరోజు పరీక్ష ముగిసింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది.

## ముగ్గురు నక్సల్స్.. ఎన్‌కౌంటర్

ములుగు,తొలివెలుగు: తెలంగాణలోని ములుగు జిల్లా,చత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ సరిహద్దులో పోలీసులు,మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్టుగా తెలుస్తోంది.తెలంగాణ పోలీస్,గ్రేహౌండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.ఈ క్రమంలో బీజాపూర్‌లోని తర్లగూడ తెలంగాణ సరిహద్దు వద్ద మావోయిస్టులు పోలీసు బలగాలకు తారసపడ్డారు. తప్పించుకునే క్రమంలో ఇరువర్గాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.ఘటనా స్థలం నుంచి మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఎస్ఎల్ఆర్,ఏకే-47 రైఫిళ్లను పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

## నటుడు రాజబాబు కన్నుమూత

హైదరాబాద్,తొలివెలుగు: ప్రముఖ నటుడు రాజబాబు కన్నుమూసారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు. రాజబాబు వయస్సు 64 సంవత్సరాలు.రాజబాబుకు భార్య,ఇద్దరు మగపిల్లలు ఒక అమ్మాయి ఉన్నారు.పలువురు సినీ ప్రముఖులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. రాజబాబు ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో దాసరి నారాయణరావు దర్శకత్వంలో స్వర్గం-నరకం,రాధమ్మ పెళ్లి సినిమాలను నిర్మించారు.ఇక 1995లో ఊరికి మొనగాడు అనే సినిమాలో మొదటి అవకాశం వచ్చింది.ఆతర్వాత చాలా సినిమాల్లో నటించారు రాజబాబు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కారు డివైడర్‌ను ఢీకొట్టి..!

మేడ్చల్,తొలివెలుగు:మేడ్చల్ జిల్లా కీసర మండలం యాద్గార్పల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్నఇద్దరు మహిళలతో పాటు బాలకృష్ణ అనే వ్యక్తి మృతి చెందారు.మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇక విషయం తెలుసుకున్నపోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మృతులను మేడ్చల్ వాసులుగా గుర్తించారు.వీరిలో ఒక మహిళ హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఏసిపి కెవిఎమ్ భార్య శంకరమ్మగా పోలీసులు గుర్తించారు.ప్రకాశం జిల్లా చీరాలలో వివాహ వేడుకకు వెళ్లి తిరిగివస్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

## పసిడి పైపైకే!

హైదరాబాద్,తొలివెలుగు:ఇండియాలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్నాయి.తాజాగా ఇప్పుడు మరో సారి బంగారం ధర పెరిగింది.ఈ ధరల ప్రకారం హైదరబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. 10 పెరిగి రూ. 44,760 కి చేరింది.అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 10 పెరిగి రూ. 48, 830కి చేరింది.మరోవైపు వెండి ధర కూడా పెరిగింది.కిలో వెండి ధర రూ. 400 పెరిగి రూ. 70,300 ఉంది.

## మరణాలు మాత్రం ఆగట్లే!

ఢిల్లీ,తొలివెలుగు: దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి స్థిరంగా కొనసాగుతోంది.గడిచిన 24 గంటల వ్యవధిలో14,306 కేసులు వెలుగు చూశాయి.అటు18,762 మంది వైరస్ నుంచి కోలుకున్నారు.కేసుల సంఖ్య అంతో,ఇంతో తగ్గుతున్నా..మరణాలు మాత్రం కాస్త కలవర పెడుతున్నాయి.కొత్తగా మరో 443 కరోనా కారణంగా మృత్యువాత పడ్డారు.తాజా మరణాలతో ఈ మహమ్మారితో ఇప్పటివరకు చనిపోయిన వారి సంఖ్య 4,54,712కి చేరింది. దేశంలో ఇప్పటివరకు కరోనా బారినపడిన వారి సంఖ్య 3.41 కోట్లను దాటగా..ఇందులో ఇప్పటికే 3.35 కోట్లమందికి పైగా కోలుకున్నారు.ప్రస్తుతం 1,67,695 మంది కరోనాతో చికిత్స పొందుతున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ముంబైలో పూరీ.. ఫ్యాన్ కంటతడి

హైదరాబాద్,తొలివెలుగు: డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ముంబైలో లైగర్ సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నాడు.అయితే..ఆయన ప్రయాణిస్తున్న సమయంలో సిగ్నల్ వద్ద పూరీ కారు ఆగగా అక్కడికి వచ్చిన అభిమాని మాట్లాడిన మాటలను నటి ఛార్మి ఇంస్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.టీఎస్ వాహనం చూసి తెలుగు వాళ్ళు అయి ఉంటారని వచ్చానని..కార్ లో పూరి జగన్నాథ్ ఉంటారని అనుకోలేదని కంటతడి పెట్టుకున్నాడు ఆ కుర్రాడు.ఆ కుర్రాడి పేరు ప్రమోద్ అని అయితే తన దగ్గర సెల్ ఫోన్ లేకపోవడంతో సెల్ఫీ తీసుకోలేదు.నేను ఈ వీడియోను అతని కోసం పోస్ట్ చేస్తున్నానని అని చెప్పుకొచ్చారు ఛార్మి.హౌప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మా ఫ్లెక్సీలు చింపేశారు

హైదరాబాద్,తొలివెలుగు:ప్లీనరీ కోసం టీఆర్ఎస్ నేతలు జీహెచ్ఎంసీ నిబంధనలను అతిక్రమించడంపై ఇప్పటికే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మలక్‌పేట్ నియోజకవర్గం అక్బర్‌బాగ్ డివిజన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు టీఆర్ఎస్ ఫ్లెక్సీలను చింపేశారు. హోంమినిస్టర్ మహమూద్ అలీ ఫోటోలు ఉన్నవాటిని తొలగించారు. దీనిపై కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఫ్లెక్సీలను చింపేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పార్టీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/